


EVENING EDITION

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
శుక్రవారం
14-11-2025
పేజీలు: 02




## టైగర్ అబీ జిందా హై.. నితీశ్ ఇంటి ముందు భారీ పోస్టర్

బీహార్‌లో నితీశ్మళ్లీ దూసుకెళ్లున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం నితీశ్ కుమార్ పార్టీ మళ్లీ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. తాజా సమాచారం ప్రకారం ఎన్డీఏ కూటమి 200 స్థానాల్లో అగ్రస్థానంలో దూసుకెళ్తున్నది. ఎన్డీఏ విక్టరీ బీహార్‌లో ఖాయమైంది. నితీశ్ ఖాతాలోనే ఆ సక్సెస్ పడింది. ఇక సీఎం నితీశ్ ఇంటి ముందు ఇవాళ ఓ భారీ పోస్టర్ దర్శనమిచ్చింది. టైగర్ అబీ జిందా హై అంటూ ఆకట్టుకునే రీతిలో ఆ పోస్టర్ వేశారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు

## ఒక్క అవకాశం అంటూ నవీన్ యాదవ్ కాంపైన్



### 24,658 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

### MIM మద్దతు

### అన్నీ తానై నడిపించిన రేవంత్ రెడ్డి

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. త్రిముఖ పోరులో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి మాగంటి సునీతపై 24,658 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై జెండా ఎగురవేసింది. ఇకపోతే ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డిపాజిట్ దక్కించుకోలేకపోయారు. ఇకపోతే భవిష్యత్‌లో ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీయేనని ఆ పార్టీ శ్రేణులు చెప్తున్నారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయఢంకా మోగించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని నవీన్ యాదవ్ కైవసం చేసుకుని సరికొత్త రికార్డు సృష్టించారు.జీహెచ్ఎంసీ పరిధిలో తమకు తిరుగేది లేదు అన్నగెలుపొందిన రెండో ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ చరిత్రకెక్కారు. జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్ఎస్ సైతం గట్టిపోటీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం తీసిపోని విధంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. ఒకానొక సందర్భంలో బీఆర్ఎస్‌కు ఎదురులేదంటూ ప్రచారం కూడా జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించడం... ఎన్నికల సమయంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలు ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపులో కీలకంగా మారాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడానికి దోహదపడిన ఆరు అంశాలను ఓసారి పరిశీలిద్దాం.


ఒక్క అవకాశం అంటూ నవీన్ యాదవ్ కాంపైన్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ చేసిన 'ఒకే ఒక విజ్ఞప్తి' గెలుపులో అత్యంత కీలకంగా మారింది. 'ఒక్క ఛాన్స్' అంటూ నవీన్ యాదవ్ పదేపదే చేసిన విజ్ఞప్తి జూబ్లీహిల్స్ ఓటర్లను ఆలోజింప చేసింది. అందులోనూ అధికార పార్టీ అభ్యర్థి కావడంతో నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని భావించి ఆయనవైపు టర్న్ అయ్యేలా చేసింది.అలాగే బీసీ వర్గానికి చెందిన నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఎప్పటినుంచో స్థానిక సమస్యలపై పోరాటం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ నుంచి రెండు సార్లు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం నుంచి నుంచి పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విష్ణువర్ధన్ రెడ్డి కంటే నవీన్ యాదవ్‌కే ఎక్కువ ఓట్లు వచ్చాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచినప్పటికీ... 12 శాతం ఓట్లు సాధించారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అజహరుద్దీన్ కోసం పనిచేశారు. ఇలా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకున ఉండటం...రెండు పర్యాయాలు ఓడిపోవడంతో ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ నవీన్ యాదవ్ ప్రజలను కోరారు. నవీన్ యాదవ్ కోరికను జూబ్లీహిల్స్ ప్రజలు తమ ఓటుహక్కుతో ఆ ఛాన్స్ ఇచ్చారు. ఏ రాష్ట్రంలోనైనా ఉప ఎన్నిక జరిగితే అది అధికార పార్టీ ఖాతాలోకి వెళ్లడానికి అవకాశాలు ఎక్కువ.నియోజకవర్గ అభివృద్ధి... అధికార పార్టీ కావడంతో ప్రజలు అధికార పార్టీకే ఉప ఎన్నికల్లో పట్టంకట్టడం తరచూ చూస్తూనే ఉన్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ అదే సీన్ రిపీట్ అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీగా హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో అంతా నమ్మి ఓట్లు వేశారు. నియోజకవర్గం అభివృద్ధి ఆకాంక్షించిన ప్రజలు అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తనే అది సాధ్యమని భావించి హస్తం గుర్తుపై ఓటు వేశారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినవీన్ యాదవ్ గెలుపులో కీలకంగా మారింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

లోకల్ గా పట్టు ఉండటం

ఇకపోతే కాంగ్రెస్ పార్టీ ఈ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపికపై పెద్ద ఎత్తునే కసరత్తు చేసింది. త్రిమెన్ కమిటీ అభ్యర్థులకు సంబంధించి ఓ నివేదికను తయారు చేసి అధిష్టానంకు పంపించింది. అయితే హైకమాండ్ నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. నవీన్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో మంచి పట్టుంది. 2014 నుంచి నియోజకవర్గాన్ని విడిచిపెట్టిపోలేదు. అంతేకాదు ప్రజలతో ముఖ్యంగా యువతతో సత్సంబంధాలు కలిగి ఉన్నాడు నవీన్ యాదవ్. ఒకవైపు యాదవ సామాజిక వర్గం ఓటర్లు మరోవైపు ముస్లిం సామాజిక వర్గాలతో సత్సంబంధాలు కలిగి ఉండటంతో నవీన్ యాదవ్ స్థానికంగా మంచి పట్టుసాధించారు. అదే ఇప్పుడు ఆయన విజయానికి బాటగా మారింది అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



# బీహార్‌లో ఎన్డీయే డబుల్ సెంచరీ..

# 201 స్థానాల్లో ఆధిక్యం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే జోరు కొనసాగుతోంది. కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ముందంజలో దూసుకెళ్తోంది. అంచనాలను మించి డబుల్ సెంచరీని దాటింది. ఇప్పటి వరకూ వెలువడిన ఫలితాల ప్రకారం ఎన్డీయే కూటమి 201 స్థానాల్లో ముందంజలో ఉన్నది. అందులో బీజేపీ 91 స్థానాల్లో, జేడీ(యూ) 81, లోక్ జన్‌శక్తి (రాంవిలాస్) 21, కూటమిలోని మిగతా పార్టీలు ఎనిమిది స్థానాల్లో ముందంజలో కొనసాగుతున్నాయి. ఇక ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 36 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో ఉంది. అందులో ఆర్జేడీ 27, కాంగ్రెస్ 4, సీపీఐ (ఎమ్) ఒక్క స్థానం, సీపీఐ (ఎమ్ఎల్) 4 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. ఇక ఇతరులు ఆరు స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పార్టీ జన్ సురాజ్ ఖాతా కూడా తెరవలేదు.

**కుప్పకూలిన మహాగఠ్‌బంధన్**

ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ ఈ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఈ కూటమి కేవలం 36 స్థానాల్లో మాత్రమే ఆధిక్యం సాధించగలిగింది. 2020 ఎన్నికల్లో 114 స్థానాల్లో గెలుపొందిన ప్రతిపక్ష కూటమి.. ఈసారి అందులో సగం కూడా దక్కించుకోలేకపోతోంది. మహాగఠ్‌బంధన్‌లో పార్టీల వారీగా.. ఆర్జేడీ కేవలం 27 స్థానాల్లో మాత్రమే ముందంజలో ఉంది. కాంగ్రెస్ నాలుగే నాలుగు స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. సీపీఐ (ఎం), సీపీఐ (ఎంఎల్).. 5 స్థానాలు ముందంజలో ఉన్నాయి. ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ రాఘోపూర్‌లో వెనుకంజలో ఉండటం ఘోర పరాభవాన్ని చూపిస్తోంది.

## చిరాగ్ పాశ్వాన్ సూపర్ షో.. 22 స్థానాల్లో లీడింగ్‌లో లోక్‌జనశక్తి పార్టీ



రసవత్తరమైన బీహార్ రాజకీయాల్లో .. యువ కెరటం చిరాగ్ పాశ్వాన్ ఎన్డీఏ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్డీఏ కూటమిలో లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) అసాధారణ పోరాటం చేసింది. బీజేపీ, జేడీయూకి ధీటుగా లోక్ జనశక్తి కూడా తన ప్రదర్శన కనబరిచింది. 29 స్థానాల్లో పోటీ చేసిన ఎల్‌జేపీ.. దాదాపు 22 స్థానాల్లో లీడింగ్‌లో ఉన్నది. తాజా ఫలితాల్లో వస్తున్న ట్రెండ్స్‌తో నితీశ్ కుమార్ మళ్లీ తన సర్కార్‌ను ఏర్పాటు చేయడం ఖాయమవుతోంది. అయితే ప్రధాని మోదీ, సీఎం నితీశ్‌కు సమానంగా బీహార్ రాజకీయాల్లో కొత్త సత్తా చాటారు చిరాగ్ పాశ్వాన్. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆ పార్టీ అయిదు స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించింది. 2020 ఎన్నికల్లో 130 స్థానాల్లో పోటీ చేసి కేవలం ఒక్క సీటు మాత్రమే ఎల్‌జేపీ గెలిచింది. ఓట్ల షేర్ అంశంలో మెరుగైన ప్రదర్శన ఇచ్చినా.. ఆ ఎన్నికల్లో అనేక సీట్లలో జేడీయూ ఓట్లను దెబ్బతీసింది. అయితే తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ తరహాలో చిరాగ్ పాశ్వాన్‌కు చర్మిషా లేదంటూ రాజకీయ నేతలు అభిప్రాయపడ్డారు. 2021లో చిన్న నాన్న పశుపతి కుమార్ పారస్ తో పార్టీలో విబేధాలు తలెత్తడం చిరాగ్ కెరీర్‌కు సమస్యగా మారింది. దళిత ఓట్లను ఆకర్షించే ఉద్దేశంతో చిరాగ్ తన పాచికను వాడారు. కఠినంగా శ్రమించడం వల్ల 2024 లోక్‌సభ ఎన్నికల్లో లోక్‌జనశక్తి అద్భుత విజయాన్ని నమోదు చేసింది. పోటీ చేసిన 5 స్థానాల్లో గెలిచింది. ఇక తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ముందుగా ప్రశాంత్ కిషోర్‌తో చర్చలు నిర్వహించేందుకు చిరాగ్ పాశ్వాన్ ఆసక్తి చూపారు. కానీ చివరకు ఎన్డీఏ కూటమితో పోరాడి 29 సీట్లల్లో పోటీ చేసేందుకు ఫిక్స్ అయ్యారు. ఒకవేళ ఎన్నికల ఫలితాలు తారుమారైనా.. తాను మాత్రం ఎన్డీఏ కూటమిని వీడేది లేదన్నారు. తనకు ప్రధాని మోదీ అంటే ఇష్టమని చిరాగ్ అన్నారు.

### సొంతింట్లో పనిచేయని ప్రశాంత్ కిషోర్ ఎన్నికల వ్యూహం..

## ఖాతా తెరవని జన్‌సురాజ్ పార్టీ



పీకే (ప్రశాంత్ కిషోర్).. దేశంలో ఈ పేరు తెలియని వారు ఉండరు. ఎక్కడ ఎన్నికలు వచ్చినా పలు పార్టీలు ప్రశాంత్ కిషోర్‌తో టచ్‌లోకి వెళ్లిపోతాయి. ఎన్నో పార్టీలకు ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరించి వారి గెలుపులో కీలక పాత్ర పోషించారు ప్రశాంత్ కిషోర్. సర్వేలు, సూచనలు, తనదైన వ్యూహాలతో పలు పార్టీల విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. అయితే, తాజాగా సొంతింట్లోనే ఆయన ఎన్నికల వ్యూహం పనిచేయకపోవడం గమనార్హం. ఎన్నికల వ్యూహకర్త సేవలకు స్వస్తి పలికిన ప్రశాంత్ కిషోర్ ఇటీవలే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. జన్ సురాజ్ పార్టీని స్థాపించారు. తొలిసారి బీహార్ ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. మొత్తం అన్ని స్థానాల్లో తన పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపారు. అధికార, విపక్షాల కంటే ముందుగానే అభ్యర్థుల జాబితా ప్రకటించారు పీకే. వెనుకబడిన తరగతులు, ముస్లిం, షెడ్యూల్ కులాల వారికి ప్రాధాన్యం కల్పించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, ఎలాంటి నేర చరిత్రలేని కొత్త ముఖాలనూ పోటీలో నిలబెట్టారు. అయితే, అక్కడ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు. బీహార్‌లో పీకే ఎన్నికల వ్యూహం ఫెయిల్ అయ్యింది. జన్‌సురాజ్ పార్టీ కనీసం ఖాతా కూడా తెరవకపోవడం గమనార్హం. శుక్రవారం ఉదయం ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే పోస్టల్ కౌంటింగ్‌లో రెండు స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇప్పుడు అది కూడా లేదు. ప్రస్తుతం 'జీరో' స్థానంలో జన్ సురాజ్ పార్టీ కొనసాగుతోంది. బీహార్‌లో అధికారమే లక్ష్యంగా తాము బరిలో దిగుతున్నామని ప్రచార సమయంలో పీకే ఊదరగొట్టారు. ఈ ఎన్నికల్లో 243 స్థానాలకుగాను 150 స్థానాలు గెలువాలన్నది తమ టార్గెట్ అన్నారు. 150 స్థానాలకు ఒక్క స్థానం తగ్గినా తాము ఓడినట్లుగానే పరిగణిస్తామని ధీమా వ్యక్తంచేశారు. తమ పార్టీ నుంచి గొప్పగొప్ప వ్యక్తులను బరిలో దించినట్లు చెప్పారు. అయితే, చివరికి ఒక్కస్థానాన్ని కూడా కైవం చేసుకోలేదు. ఇక ఈ ఎన్నికల్లో పీకే ఎక్కడ పోటీ కూడా చేయలేదు. పార్టీ ప్రయోజనాల కోసమే తానీ నిర్ణయం తీసుకున్నట్టు పీటీఐ ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే అవకాశం లేదని తేల్చిన విషయం తెలిసిందే. కాగా, మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 6వ తేదీన తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ నిర్వహించారు.

# కాంత మూవీ రివ్యూ



దుల్కర్ సల్మాన్, రానా.. ఇద్దరూ సినిమా అంటే ప్రత్యేకమైన అభిరుచి వున్న నటులు. ఈ ఇద్దరూ కలసి నటిస్తూ నిర్మించిన సినిమాగా అందరి దృష్టిని ఆకర్షించింది 'కాంత'. ఇదొక పీరియాడిక్ డ్రామా. ఈ కథకు సంబంధించి తమిళనాడులో వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి. అయితే సినిమా టీం మాత్రం ఇది ఎవరి బియోపిక్ కాదు.. ఫిక్షనల్ స్టొరీని చెప్పింది. మరి బియోపిక్ లా అనిపించిన ఆ ఫిక్షనల్ కథ ఏమిటి ? దుల్కర్, రానా కలసి చేసిన ఈ ప్రయత్నం ప్రేక్షకులని అలరించిందా ? రివ్యూలో చూద్దాం. అయ్య (సముద్రఖని) పేరు ప్రఖ్యాతలున్న దర్శకుడు. తన తల్లి శాంత కథని సినిమాగా తీయాలనుకుంటాడు. తన శిష్యుడైన మహదేవన్ (దుల్కర్ సల్మాన్) అందులో హీరో. మహదేవన్ కు స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది అయ్యనే. కానీ ఇద్దరి మధ్య ఈగో క్లాష్ తో దూరం పెరుగుతుంది. కొన్ని కారణాల వలన ఆగిపోయిన 'శాంత' మళ్ళీ పట్టాలెక్కుతుంది. అయితే ఈసారి తను చెప్పిన క్లైమాక్స్‌తోనే సినిమాని తీయాలనే కండీషన్ పెడతాడు మహదేవన్. అంతేకాదు శాంతని `కాంత`గా మార్చేస్తాడు. కథానాయికగా కుమారి (భాగ్యశ్రీ బోర్సే) ప్రాజెక్ట్ లోకి వస్తోంది. కుమారి, మహదేవన్ మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఈగో క్లాష్ తో సాగుతున్న సినిమాకి మరో సమస్య వచ్చిపడుతుంది. సినిమా యూనిట్ లో ఒకరు హత్యకు గురవుతారు. ఆ హంతకుడిని కనిపెట్టేందుకు ఇన్స్‌పెక్టర్ దేవరాజ్ (రానా దగ్గుబాటి) రంగంలోకి దిగుతాడు. తర్వాత ఏం జరిగింది ? హత్య చేసింది ఎవరు ? అయ్యా, మహాదేవ్ ఈగో కి కారణం ఏమిటి ? చివరి కాంతకి ఎలాంటి క్లైమాక్స్ దొరికుందనేది తెరపై చూడాలి. సినీ రంగంలో ఉద్ధండులైన దర్శక, హీరో మధ్య నెలకొన్న ఈగో క్లాష్ కాన్ఫ్లిక్ట్ తో నడిచే కథ ఇది. ఈ కాన్ఫ్లిక్ట్ కి ఒక మర్డర్ మిస్టరీ తోడు కావడం, అలాగే 1950 నేపథ్యం కావడంతో తెరపై చూస్తున్నప్పుడు ఒక కొత్త అనుభూతి కలిగించింది. సినిమా మొదలైన ఐదు నిమిషాల్లోనే అలనాటి సినీ ప్రపంచంలో ప్రేక్షకుడు లీనమైపోతాడు. ప్రథమార్ధం సినిమాలో సినిమా చుట్టూ నడిచే సన్నివేశాలు నిజంగా సినిమాని ఫిల్మ్ మేకింగ్ ని ఇష్టపడే ప్రేక్షకులకు మరింతగా నచ్చుతాయి. మర్డర్ తో కథ కొత్త మలుపు తిరుగుతుంది.సెకండ్ హాఫ్ హత్య కేసు పరిశోధన చుట్టూనే సాగుతుంది. సడన్ తీసుకున్న ఈ టర్న్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ ఫీలింగ్ కలిగిస్తుంది. రానా పాత్ర ప్రవేశం ఆసక్తిని పెచుతుంది. కాకపోతే ఇన్వెస్టిగేషన్ కాస్త లాగ్ అనిపిస్తుంది. అయితే క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచింది. అక్కడ పండిన డ్రామా, దుల్కర్ నటన నెక్స్ట్ లెవల్ లో వుంటుంది. ఈ సినిమాకి బలం కథ కథనం అనడం కంటే నటీనటులు అద్భుతమైన ప్రదర్శన కారణంగా నిలబడిన సినిమా ఇది. నిజంగా దుల్కర్ తన కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. తన లుక్, పెర్ఫార్మెన్స్, డైలాగ్ డిక్షన్, ముఖ్యంగా క్లోజప్పుల్లో తన ఎక్స్ ప్రెషన్స్ 'వావ్' అనిపించేలా వుంటాయి. నటిగా భాగ్యశ్రీకి ఫుల్ మార్కులు పడిపోతాయి. అలనాటి తార పాత్రలో పరకాయప్రవేశం చేసింది. సముద్రఖని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దుల్కర్, సముద్రఖని పోటీపడి నటించారు. రానా పాత్ర కూడా చక్కగా కుదిరింది. నిజానికి ఇందులో ఇన్వెస్టిగేషన్ కొత్తగా వుండదు. కానీ రానా ప్రజెన్స్ రొటీన్ ని కూడా ఇంటెన్స్ గా ఫీల్ అయ్యేలా చేసింది.సంగీతం, కెమెరా వర్క్ ఈ సినిమాకి మరో పెద్ద ఎసెట్. దాని విజువల్స్ ఒక గోల్డెన్ ఏజ్ సినిమా చూస్తున్న అనుభూతిని కలిగించాయి. ఆర్ట్ వర్క్ చక్కగా కుదిరింది. సినిమా, సినిమా నిర్మాణం, వింటేజ్ సినిమాపై ఇష్టం వున్న ఆడియన్స్ కి కాంత మరింతగా కనెక్ట్ అవుతుంది.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ది గెలుపే కాదు..
# నైతిక విజయం మాదే..

**బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ అన్నారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనది, బీఆర్ఎస్‌దే అని ఆమె స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కౌంటింగ్ అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని అన్నారు. పోలింగ్ రోజున ఎంతో అరాచకం సృష్టించారని తెలిపారు. ఒక మహిళపై అంతమంది రౌడీయిజం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అన్నారు. నేను ఏం మాట్లాడినా.. కార్యకర్తలను పరామర్శించినా తప్పుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇవాళ ఉదయం నుంచే కౌంటింగ్ హాలులో ఆడవాళ్లపై కాంగ్రెస్ ర్యాగింగ్ మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. ఒక మహిళపై కాంగ్రెస్ నేతలు రౌడీ రాజకీయం చేశారని అన్నారు. ప్రజలను కాంగ్రెస్ భయభ్రాంతులకు గురిచేసిందని తెలిపారు. గత ఎన్నికలు, ప్రస్తుత ఎన్నికలకు మధ్య తేడా ఏంటో ప్రజలు గమనించారని అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.




# ఏపీ దేశానికి గేట్‌వేలా మారుతోంది

దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా ఏపీ ఎదుగుతోందని తెలిపారు. వైజాగ్‌లో జరుగుతున్న సీఐఐ పార్టనర్‌షిప్ సదస్సుకు చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉందని.. 2047లోగా భారత్ నంబర్‌వన్ ఎకానమీ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే ఇండియాకు తిరుగు ఉండదని అన్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చిందని తెలిపారు. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ వినియోగం, స్వచ్ఛాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయని తెలిపారు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుందని అన్నారు. వైజాగ్‌ను సురక్షితమైన నగరంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. దేశానికి గేట్ వేలా ఏపీ మారుతోందని తెలిపారు. పెట్టుబడిదారుల లక్ష్యంగా ఏపీ ఎదుగుతోందని.. రాష్ట్రానికి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు.



# దివ్యభారతి హాట్ పోజులు

తమిళ భామ దివ్యభారతి తాజాగా ఇలా బికినీలో ఫొటోలు షేర్ చేసి వైరల్ అవుతుంది.తమిళ భామ దివ్యభారతి త్వరలో సుధీర్ సరసన GOAT సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇవ్వనుంది. తాజాగా ఇలా హాట్ పోజులతో ఫోటోలు షేర్ చేసి అలరిస్తుంది.ఈ అమ్మడు కెరీర్ తొలినాళ్లలో బాడీ షేమింగ్ కామెంట్స్ ఎదుర్కొంది. అంతేకాకుండా ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కానీ మొదటి చిత్రంతోనే సూపర్ హిట్ అందుకుంది. ఈ బ్యూటీ మరెవరో కాదు తమిళ క్రేజీ హీరోయిన్ దివ్య భారతి.డీగ్లామరస్‌గా ఉన్న ఈ భామ.



# ఎన్నికలో ఓడిపోయామని నిరాశ లేదు..
# బలంగా తిరిగొస్తాం


ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పాత్రను ప్రజలు గమనించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామని ఆశించామని.. కానీ ఓడిపోయామని తెలిపారు. ఓడిపోయామని తమకు ఎలాంటి నిరాశ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమిపై విశ్లేషించుకుంటామని.. దీనిపై ఆత్మ విమర్శ చేసుకుంటామని తెలిపారు. ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెండేండ్లుగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నామని కేటీఆర్ తెలిపారు లగచర్ల, హైడ్రా బాధితులు, మూసీ బాధితులు, ఆరు గ్యారంటీల విషయంలో రెండేండ్లుగా ప్రభుత్వంపై బ్రహ్మాండంగా గొంతెత్తి పోరాడమని గుర్తుచేశారు. తమపై చేసిన ఆరోపణలను కూడా సమర్థంగా తిప్పికొట్టామని చెప్పారు. రేపటి రోజు కూడా ఇలాగే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వాన్ని నిలదీయడంలో సఫలమయ్యామని చెప్పారు. గెలవాల్సింది పార్టీలు కాదు.. ప్రజలు అని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ ఎన్నిక ఎలా జరిగిందనే దానిపై ప్రజల్లో చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని అక్రమాలకు తెరలేపిందో నెల రోజుల ముందే చెప్పామని తెలిపారు. అభ్యర్థి సొంత తమ్ముడికి మూడు ఓట్లు ఉన్న విషయాన్ని ఆధారాలతో సహా ప్రజల ముందు పెట్టామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని.. కోర్టుకు వెళ్లామని తెలిపారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేశామని అన్నారు. ఏదేమైనా ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పు శిరోధార్యం అని.. దాన్ని తప్పకుండా గౌరవిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేసిన వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో పనిచేసే తమ్ముళ్లు, చెల్లెళ్లకు అభినందనలు చెప్పారు. మీకు ఎలాంటి జీతం ఇవ్వకపోయినా.. పార్టీ మీద, నాయకుడి మీద ప్రేమతో మీరు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమితో నిరాశ పడవద్దని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. గెలుపోటములు సహజమని తెలిపారు. రబ్బర్ బంతిని గోడకు విసిరితే ఎంత బలంగా తిరిగొస్తుందో.. అలాగే మనం కూడా బలంగా వద్దామని తెలిపారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేదాకా.. శక్తివంచన లేకుండా కష్టపడదామని పిలుపునిచ్చారు.

# ఆటోను ఢీకొన్న ఇసుక లారీ ..
# ఐదుగురు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు

**ఒకరి పరిస్థితి విషమం**



మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆటోను లారీ ఢీ కొట్టడంతో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రం నుంచి కురవి మండలం నేరడలో కేజీబీవీ పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుల ఆటోను ఓ ఇసుక లారీ ఢీకొట్టింది. కేజీబీవీ ఉపాధ్యాయులైన సింధుజ, కళావతి, రాధ, స్వరూప, శైలజ వివిధ మండలాల నుంచి వచ్చి ప్రతిరోజు ఆటోలు నేరడ కేజీబీవీ విద్యాలయానికి వెళ్తుంటారు. ఈ క్రమంలో శుక్రవారం శనిగపురం శివారు బోరింగ్ తండా వద్ద ఇసుక లోడుతో వస్తున్న లారీ ఆటోను బలంగా ఢీకొంది. దీంతో అందులో ఉన్న డ్రైవర్ తో సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒక ఉపాధ్యాయురాలు పరిస్థితి విషమంగా ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






# ట్రంప్‌కు క్షమాపణలు చెప్పిన బీబీసీ

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు .. ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ క్షమాపణలు చెప్పింది. ట్రంప్ ప్రసంగాన్ని తప్పుగా ఎడిట్ చేసి ప్రసారం చేసినట్లు బీబీసీపై ఆరోపణలు ఉన్నాయి. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీసీసీ ఛానల్‌లో ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే దీనికి సంబంధించి కొన్ని రోజుల క్రితం బీసీసీలో ఉద్యోగం చేస్తున్న ఇద్దరు ఉన్నత వ్యక్తులు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ ప్రోగ్రామ్‌తో ట్రంప్ పేరుప్రఖ్యాతలకు నష్టం కలిగేలా ప్రవర్తించలేదని బీసీసీ వెల్లడించింది. ట్రంప్ దాఖలు చేసిన బిలియన్ డాలర్ల నష్టపరిహారం కేసును బీబీసీ తోసిపుచ్చింది.